ONE PERSON CAN MAKE DIFFERENCE
B.K. YADAV FOUNDATION

# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
సెప్టెంబరు 16, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## మా జోలికొస్తే ఊరుకోం: సీఎం రేవంత్

- వచ్చిన వారికి ఇక మూడినట్లే... ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- కొందరు సన్నాసులు ఇంటికొస్తామన్నారు.. మనవాళ్లే అక్కడికి వెళ్లారు..
- చింతపండు అయ్యాక మనమే వచ్చి దాడి చేశామంటున్నారు..
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఉదంతాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ వ్యాఖ్యలు
- టీపీసీసీ కొత్త చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించిన మహేశ్‌కుమార్‌గౌడ్
- అనంతరం జరిగిన సభలో ప్రసంగించిన ముఖ్యమంత్రి
- పార్టీని, ప్రభుత్వాన్ని జోడెద్దుల్లా ముందుకు తీసుకెళ్తామని వెల్లడి
- మూడు, నాలుగు నెలల తర్వాత 'స్థానిక'ఎన్నికలు అనే సంకేతాలు
- నేను పవర్ సెంటర్‌ను కాదు.: మహేశ్‌కుమార్‌గౌడ్
- ప్రభుత్వానికి, పార్టీకి మధ్య వారధిగా పనిచేస్తానని వెల్లడి

## ఫార్మాసిటీ ఉంటుందా? లేదా?

ప్రాజెక్టు వద్దనుకుంటే
రైతుల భూములు తిరిగి ఇచ్చేయాలి
సీఎం రేవంత్‌కు కేటీఆర్ బహిరంగ లేఖ



హైదరాబాద్: ఫార్మాసిటీ ప్రాజెక్టును ప్రభుత్వం కొనసాగిస్తుందా? లేదా? అనే అంశంపై స్పష్టత ఇవ్వాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు, సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. హైకోర్టు సైతం ఈ విషయంలో స్పష్టత కోరిందని, తక్షణమే ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాన్ని వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. లైఫ్ సైన్సెస్, ఫార్మా రంగాల్లో హైదరాబాద్‌ను అంతర్జాతీయంగా నంబర్ వన్‌గా నిలిపే ఉద్దేశంతో ఫార్మా సిటీ అనే బృహత్తరమైన ప్రాజెక్టును గత కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిందని గుర్తు చేశారు. 9.7 బిలియన్ డాలర్ల పెట్టుబడులను సాధించే లక్ష్యంతో ఫార్మా సిటీ ప్రాజెక్ట్‌ను

(మిగతా 2వ పేజీలో)



## రాజీనామా చేస్తా

**పదవి నుంచి తప్పుకొంటానని ఢిల్లీ సీఎం కేజ్రీ ప్రకటన**

- పార్టీని చీల్చేందుకు బీజేపీ కుట్రలు.. దేవుడు అండగా ఉండి రక్షించాడు
- రాజ్యాంగాన్ని కాపాడాలనే ఇంతకాలం రాజీనామా చేయలేదు
- నిర్దోషిగా నిరూపించుకునే వరకు ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోను
- నవంబరులోనే ఎన్నికలు నిర్వహించాలి.. సీఎం పదవిని ప్రజాకోర్టు నిర్ణయిస్తుంది
- కార్యకర్తల భేటీలో కేజ్రీవాల్ వ్యాఖ్యలు.. కొత్త సీఎంగా ఆతిషికి అవకాశాలు!




## నేడు ఉప్పల పెద్దులు దశదిన కార్యక్రమం



సంస్థాన్ వార్త మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 16 : మా నాన్నగారు కీ,శే ఉప్పల పెద్దులు గారి దశదిన కార్యక్రమానికి హాజరై వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉప్పల లింగస్వామి ఆయన సోదరులు, కుటుంబ సభ్యులు కోరారు. 07-09 -2004 శనివారం రోజున స్వర్గస్తులైనారు అని తెలుపుటకు చింతిస్తున్నాను, మా నాన్నగారి దశదినకర్మ కార్యక్రమం16-09-2024 నాడు మా స్వగ్రామం సంస్థాన్ నారాయణపురంలోని శ్రీ వెంకటేశ్వర గార్డెన్స్ అండ్ ఫంక్షన్ హాల్ లో దశదిన కర్మ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున తాము సకాలంలో విచ్చేసి మా నాన్నగారి ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరారు.

# వరద బాధితులకు ఆపన్నహస్తం

### జీవీకే, దివీస్ సంస్థలు రూ.5 కోట్ల చొప్పున విరాళం

### సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లకు చెక్కుల అందజేత

అమరావతి, సెప్టెంబరు 15 : రా ష్ట్రంలో వరద బాధితులను ఆదుకునేందుకు పెద్ద మనసుతో అనేక మంది దాతలు ముందుకొస్తున్నారు. ఆదివారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి, సీఎం సహాయ నిధికి పలువురు దాతలు విరాళాలను చెక్కుల రూపంలో అందజేశారు. విరాళాలు అందజేసిన దాతలకు సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. జీవీకే ఫౌండేషన్ చైర్మన్ జీవీకే రెడ్డి, జీవీ సంజయ్‌రెడ్డి రూ. 5కోట్ల చెక్కు అందజేశారు. కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ చైర్మన్ అరుణ్ అలగప్ప, ఎండీ శంకర్‌సుబ్రహ్మణ్యం రూ. కోటీ 50లక్షలు, కాంటినెంటల్ కాఫీ తరఫున చల్లా శ్రీకాంత్ రూ. కోటీ 11లక్షలు, చల్లా రాజేంద్రప్రసాద్ ఫ్యామిలీ ఫౌండేషన్ తరఫున చల్లా అజిత రూ. కోటి, ట్రైజియో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ వేములపల్లి అశోక్, వేములపల్లి రోహిత్ రూ. కోటి, లారస్ ల్యాబ్స్ ఫౌండర్, సీఈవో డాక్టర్ సత్యనారాయణ చావా, నాగరాణి చావా రూ. కోటి అందించారు. అదేవిధంగా నెల్లూరుకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త గంటా రమణయ్య నాయుడు, ఆయన కుమారుడు రమేశ్, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు, ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు కుమారులు ధనుష్, కార్తీక్ సంయుక్తంగా రూ. కోటి రూపాయల విరాళాన్ని సీఎం చంద్రబాబుకు అందజేశారు. అలాగే, చలసాని చాముండేశ్వరి, శ్రీమన్ రూ. 25లక్షలు, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ రూ. 2లక్షలు, నరసింహారావు రూ. 2లక్షలు సీఎంకు చెక్కు రూపంలో అందించారు. ఈ సందర్భంగా చంద్రబాబు వారితో మాట్లాడుతూ ఇలాగే ప్రజాసేవలో పాల్గొంటూ ముందుకు సాగాలని అభినందించారు.

**దివీస్ సంస్థ మొత్తం 9.8కోట్ల భూరి విరాళం!**

దివీస్ సంస్థ సీఈవో దివి కిరణ్ ఆదివారం హైదరాబాద్‌లో మంత్రి నారా లోకేశ్‌ను కలిసి రూ. 5కోట్ల చెక్కును అందజేశారు. ఈ నెల 1 నుంచి 8 వరకు వరద బాధితులకు ఆహారాన్ని అందించేందుకు ఇంతకుముందే అక్షయపాత్ర ఫౌండేషన్‌కు దివీస్ సంస్థ రూ. 4. 8కోట్లను అందజేసింది. మొత్తం రూ. 9. 8కోట్లు విరాళమిచ్చిన దివీస్‌ను లోకేశ్ అభినందించారు.



# జమిలి ఈ టర్మ్‌లోనే!

### ఒక దేశం-ఒకే ఎన్నికకు

### అన్ని పార్టీల మద్దతుపై మోదీ సర్కారు ఆశాభావం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15: లోక్‌సభలో బీజేపీకి సొంతగా సంపూర్ణ మెజారిటీ లేనప్పటికీ జమిలి ఎన్నికలు నిర్వహించాలని గట్టి పట్టుదలగా ఉంది. 'ఒక దేశం-ఒకే ఎన్నిక'కు పార్టీలకతీతంగా మద్దతు లభిస్తుందని మోదీ సర్కారు ఆశాభావంతో ఉంది. మోదీ సారథ్యంలోని ప్రభుత్వం మూడోసారి అధికార పగ్గాలు చేపట్టి వంద రోజులు పూర్తవుతోందని.. పాలక కూటమిలో సమన్వయం అద్భుతంగా ఉందని.. ఈ బంధం ఐదేళ్లూ పటిష్ఠంగా కొనసాగుతుందని గట్టిగా భావిస్తోందని పేరు చెప్పడానికి ఇష్టపడని ప్రభుత్వ వర్గాలు ఆదివారం తెలిపాయి. 'జమిలి ఎన్నికలు ఈ టర్మ్‌లోనే అమలవుతాయి. వాస్తవ రూపం దాల్చబోతోంది' అని వెల్లడించాయి. లోక్‌సభ ఎన్నికలకు బీజేపీ విడుదల చేసిన మేనిఫెస్టోలో జమిలి ఎన్నికల హామీ కూడా ఉంది. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు సమాంతరంగా ఒకేసారి ఎన్నికలు జరపాలని.. ఇవి పూర్తయిన వంద రోజుల వ్యవధిలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలంటూ.. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ సారథ్యంలోని అత్యున్నత స్థాయి కమిటీ ఇప్పటికే సిఫారసు చేసింది. జాతీయ లా కమిషన్ కూడా 2029 నుంచి లోక్‌సభ, అసెంబ్లీలు, పంచాయతీలు/మున్సిపాలిటీలకు ఒకే దఫా ఎన్నికలు జరపాలని.. ఒకవేళ త్రిశంకు సభ ఏర్పడితే లేదా అవిశ్వాస తీర్మానంలో ప్రభుత్వాలు ఓడిపోతే ఐక్య ప్రభుత్వాలు ఏర్పాటుచేయాలన్న నిబంధనతో విడిగా ఓ నివేదిక సమర్పించే అవకాశం ఉంది. తన సిఫారసుల అమలుకు ప్రత్యేక గ్రూపు ఏర్పాటు చేయాలని కోవింద్ కమిటీ ప్రతిపాదించింది. అలాగే జమిలి ఎన్నికలకు 18 రాజ్యాంగ సవరణలను సూచించింది. వీటిలో ఎక్కువ సవరణలకు రాష్ట్రాల అసెంబ్లీల ఆమోదం అక్కర్లేదని వివరించింది.

**'కులం' కాలమ్ ఉంటుందా?**

జనాభా లెక్కల సేకరణ ప్రక్రియ త్వరలోనే ప్రారంభం కానుంది. అయితే కులాలవారీగా జనగణన చేపట్టడంపై కేంద్రం ఇంకా నిర్ణయం తీసుకోలేదు. సదరు డాక్యుమెంటుపై 'కులం' కాలమ్ పెట్టాలా.. అక్కర్లేదా అన్న దానిపై నిర్ణయం తీసుకోవలసి ఉందని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు, కొన్ని ఎన్డీయే పార్టీలు కూడా కులగణన చేపట్టాలని గట్టిగా డిమాండ్ చేస్తున్నాయి. జనాభా లెక్కలు వెల్లడైన తర్వాత చట్టసభల నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ జరుగుతుంది. ఇది పూర్తికాగానే లోక్‌సభ, అసెంబ్లీల్లో మహిళలకు మూడో వంతు సీట్ల కేటాయింపు అమల్లోకి వస్తుంది. కాగా, ప్రభుత్వ ఎన్యుమరేటర్ల ద్వారా కాకుండా తమంత తాము జనగణన దరఖాస్తును నింపాలనుకునే పౌరులు ఎన్‌పీఆర్‌లో రిజిస్టర్ చేసుకోవచ్చు. ఇదిలా ఉండగా, రెండేళ్లలో దేశంలో నక్సలిజం పూర్తిగా కనుమరుగవుతుందని కేంద్ర వర్గాలు అంచనా వేస్తున్నాయి. మోదీ ప్రభుత్వం మూడోసారి అధికారం చేపట్టిన తర్వాత మొదటి 100 రోజుల కార్యాచరణ జాబితాలోనే నక్సల్స్ సమస్యపై దృష్టి పెట్టింది. ఈ నేపథ్యంలో భద్రతా బలగాల ఆపరేషన్లలో 150 మందికి పైగా మావోయిస్టులు హతమయ్యారు.

# సాయి పద్మావతి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

### ముఖ్య అతిథిగా హయత్ నగర్ కార్పొరేటర్ జీవన్‌రెడ్డి





హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 15 : హయత్ నగర్ సాయి పద్మావతి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్ లో నెలకొల్పిన మహాగణపతి మండపంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ జీవన్ రెడ్డి విచ్చేశారు,ఈ సందర్భంగా? మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో శాంతియుత వాతావరణంలో పోలీస్ శాఖ వారి నిబంధనలు పాటిస్తూ గణపతి ఉత్సవాలను నిర్వహించాలని తెలిపారు, గణపతి విగ్రహ దాత బండారు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ. అన్నదానం స్వీకరించిన వారి ఆశీస్సులు అన్నదానం చేసిన వారి జీవితాల్లో సానుకూలతను తెస్తాయని అన్నారు. సాయి పద్మావతి కాలనీ అధ్యక్షులు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రజల్లో భక్తి భావన పెంపొందించడానికి, గణేష్ ఉత్సవాలను భక్తి భావనతో క్రమశిక్షణతో నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరు మహాగణపతి పూజా కార్యక్రమానికి హాజరై ఆ గణనాథుని దీవెనలు పొందాలని తెలిపారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న సాయి పద్మావతి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు వి. దయాకర్ రెడ్డి ,వైస్ ప్రెసిడెంట్ బండారు సుధాకర్ రెడ్డి, సెక్రటరీ కె. పూర్ణచంద్రరావు ,ట్రెజరర్ శ్రీనివాస్ గౌడ్, గౌరవ సలహాదారులు పి బలవంత రెడ్డి, బి యాదగిరి గౌడ్, ప్రెసిడెంట్ బాల కోటిరెడ్డి, ముఖ్య సలహాదారులు మహేందర్ రెడ్డి, పద్మావతి కాలనీ ప్రజలు మహిళలు చిన్నపిల్లలు భారీ సంఖ్యలో పాల్గొని అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# చేతకాని సీఎం వల్లే దౌర్భాగ్యం



ప్రధానిని చేయాలి. అప్పుడే మనం ఫైనల్స్‌లో గెలిచినట్టు. తెలంగాణ నుంచి ఆ ఎన్నికల్లో 15 మందిని కాంగ్రెస్ ఎంపీలుగా గెలిపించాలి. అప్పటివరకు ఎవరూ విశ్రమించొద్దు"అని పిలుపునిచ్చారు.

**రాజీనామా చేస్తానన్న వ్యక్తి ఎక్కడ?**

తాను టీపీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించాక ఇంద్రవెల్లిలో సమరశంఖం పూరించానని సీఎం రేవంత్ గుర్తు చేసుకున్నారు. అప్పటి నుంచి వెనుదిరిగి చూడకుండా నేతలను, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి తెచ్చేందుకు పనిచేశానని చెప్పారు. అధికారంలోకి వచ్చిన రెండు రోజులకే ఆరు గ్యారంటీల అమలు ప్రారంభించామన్నారు. "దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు ఒకేసారి రూ. 18 వేల కోట్లు రుణమాఫీ చేశాం. కాంగ్రెస్ రైతు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానన్న సన్నాసి ఎక్కడ? కావాలంటే వివరాలు పంపిస్తా.."అని రేవంత్ వ్యాఖ్యానించారు. కేసీఆర్, కేటీఆర్‌ల ఉద్యోగాలు ఊడగొడితేనే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని తాను చెప్పానని.. చెప్పినట్టుగానే ఇప్పటికే 65 వేల ఉద్యోగాలు ఇచ్చామని పేర్కొన్నారు.

**దేశానికి ఒలింపిక్స్ బంగారు పతకం తెస్తాం!**

క్రీడలను ప్రోత్సహించేందుకు రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు. 2028 ఒలింపిక్స్‌లో దేశం తరఫున బంగారు పతకాన్ని తెచ్చే బాధ్యతను తెలంగాణ తీసుకుంటుందన్నారు. రాష్ట్ర భవిష్యత్ అవసరాలకు తగినట్టుగా ఫోర్త్ సిటీ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు.

**నేను పవర్ సెంటర్‌ను కాదు : టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్**

కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ గుర్తింపు ఇస్తుందనేందుకు తన నియామకమే నిదర్శనమని నూతన టీపీసీసీ చీఫ్‌గా మహేశ్‌కుమార్‌గౌడ్ చెప్పారు. తాను పీసీసీ అధ్యక్షుడిని అవుతానని అనుకోలేదని.. పార్టీ బాధ్యతలు చూడాల్సి వస్తుందని అప్పుడప్పుడూ రేవంత్‌రెడ్డి అంటుంటే ఊరికే అంటున్నారని భావించేవాడినని తెలిపారు. పీసీసీ అధ్యక్షుడిగా తనకెలాంటి భేషజాలు లేవని.. తాను పవర్ సెంటర్‌ను కానని చెప్పారు.

తాను ప్రభుత్వానికి, పార్టీకి మధ్య వారధిగా ఉంటానని.. తాను పీసీసీ అధ్యక్షుడిగా, రేవంత్‌రెడ్డి సీఎంగా ఉన్నంత కాలం పార్టీ కార్యకర్తలపై గీత కూడా పడనీయమని పేర్కొన్నారు. ప్రతి జిల్లాలో పార్టీ కార్యాలయాలు నిర్మించాలన్నదే తన లక్ష్యమని, ఆ దిశలో ప్రభుత్వం కూడా సహకారం అందించాలని కోరారు. మంత్రులు వారంలో రెండు రోజులు గాంధీ భవన్‌కు రావాలని.. జిల్లాలకు వెళ్లినప్పుడు జిల్లా పార్టీ కార్యాలయాలకు వెళ్లాలని కోరారు. సీఎం రేవంత్ కూడా వీలును బట్టి నెలకు రెండు సార్లయినా గాన్యీదీభవన్‌కు వచ్చి వెళ్లాలన్నారు. దీనివల్ల పార్టీ శ్రేణులతో మమేకం కావొచ్చున్నారు.

**సౌమ్యుడినేగానీ.. కరాటే బ్లాక్ బెల్ట్ ఉంది..**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని ప్రతిపక్షాలు చూస్తున్నాయని.. సోషల్ మీడియాను సోషల్‌సెన్స్ లేకుండా ఉపయోగించుకుంటున్నాయని మహేశ్‌గౌడ్ విమర్శించారు. వాటిని ఎదుర్కోవాల్సింది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలేనని, గ్రామగ్రామానికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను వివరించాలని పిలుపునిచ్చారు. తనను సౌమ్యుడని సీఎం రేవంత్‌రెడ్డి అంటున్నారని.. ప్రజాస్వామ్యంలో తాను సౌమ్యుడినే అయినా కరాటేలో బ్లాక్‌బెల్ట్ ఉందని చమత్కరించారు.

**పెళ్లి ముహూర్తం పెట్టిన అయ్యగారితోనే..**

మహేశ్‌కుమార్‌గౌడ్ తన పెళ్లికి ముహూర్తం పెట్టిన పురోహితుడితోనే పీసీసీ అధ్యక్ష బాధ్యతల స్వీకార కార్యక్రమంలో పూజలు చేయించారు. ఆయన నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లికి చెందిన పూజారి కృష్ణమాచార్యులు. ఆయన, గాంధీభవన్ పూజారి శ్రీనివాసమూర్తి ఇద్దరూ కలిసి పూజలు చేశారు. ఇక గాంధీభవన్‌తో తనకు 40 ఏళ్ల అనుబంధం ఉందని, తన అడుగుపడని మిల్లీమీటర్ స్థలం కూడా గాంధీభవన్‌లో లేదని.. ప్రతి గోడ, కిటికీ, తలుపును తాను తాకానని మహేశ్‌గౌడ్ గుర్తు చేసుకున్నారు. పీసీసీ అధ్యక్షుడిగా తన తొలి ప్రసంగంతోనే కార్యకర్తలను ఆకట్టుకున్నారు. సౌమ్యుడిని అంటూనే కరాటేలో బ్లాక్‌బెల్ట్ ఉందన్నారు. పార్టీ నేతలకు అందుబాటులో ఉండటం కోసం మంత్రులు తరచూ గాంధీభవన్‌కు, జిల్లా కార్యాలయాలకు రావాలని కోరారు.

**రేవంత్ నుంచి జెండా అందుకుని..**

పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకునేందుకు మహేశ్‌గౌడ్ హైదరాబాద్‌లోని నార్సింగి నుంచి భారీ ర్యాలీగా అమరవీరుల స్థూపం వద్దకు వచ్చారు. అక్కడ నివాళులు అర్పించిన అనంతరం గాంధీభవన్‌కు చేరుకుని.. సీఎం రేవంత్‌రెడ్డి నుంచి టీపీసీసీ చీఫ్ బాధ్యతలు తీసుకున్నారు. సభా ప్రాంగణంలో రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా పార్టీ జెండాను అందుకున్నారు.

# రాజీనామా చేస్తా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15: ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ సంచలన నిర్ణయాన్ని ప్రకటించారు. రెండ్రోజుల్లో సీఎం పదవికి రాజీనామా చేస్తానని

వెల్లడించారు. "నేను నిర్దోషిగా నిరూపించుకునేంత వరకు సీఎం పదవిలో ఉండను. వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఆప్‌ను గెలిపించి, అధికారం కట్టబెట్టేవరకు సీఎం పీఠాన్ని అధిరోహించను" అని వ్యాఖ్యానించారు. రాజీనామా తర్వాత.. తదుపరి సీఎంను ప్రకటిస్తామని పేర్కొన్నారు. ఆదివారం ఢిల్లీలోని ఆప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో కేజ్రీవాల్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆప్ కష్టాల్లో ఉన్నప్పుడు భగవంతుడే తమ వెంట ఉండి, ముందుకు నడిపించారని, దేవుడిచ్చిన ధైర్యంతోనే శత్రువులపై పోరాడుతామని ఉద్ఘాటించారు. కాగా, ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో సుప్రీంకోర్టు శుక్రవారం కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే..! ఆర్నెల్లుగా జైలులో ఉన్న ఆయన సుప్రీంకోర్టు తీర్పుతో విడుదలయ్యారు. అప్పుడు విలేకరులతో మాట్లాడుతూ దేశాన్ని బలహీనపరుస్తూ.. విభజించే ప్రయత్నాలు చేస్తున్న శక్తులపై తాను పోరాటం చేస్తానని ప్రతినబూనారు. ఆదివారం కార్యకర్తలతో భేటీ అయ్యారు. "మా నేతలు సత్యేందర్ జైన్, అమానతుల్లాఖాన్ ఇంకాజైలులోనే ఉన్నారు. వారూ త్వరలో బయటకు వస్తారని భావిస్తున్నాను" అనే ఆశాభావం వ్యక్తం చేశారు. తన రాజీనామా తర్వాత కొత్త సీఎం ఎంపికకు పార్టీ నిర్ణయం తీసుకుంటుందన్నారు. బీజేపీపై ఆయన తీవ్రవ్యాఖ్యలు చేశారు.

"ఆప్‌ను ముక్కలు చేసేందుకే బీజేపీ నన్ను జైలుకు పంపింది. ఆప్‌లో చీలికలు తెచ్చి ఢిల్లీలో గద్దెనెక్కాలని కుట్రలు పన్నింది. కానీ పార్టీని విచ్ఛిన్నం చేయలేకపోయింది" అన్నారు. బీజేపీ కుట్రలను ముందే గుర్తించి, రాజ్యాంగాన్ని రక్షించాలనే ఉద్దేశంతోనే తాను ఇంతకాలం రాజీనామా చేయలేదని పేర్కొన్నారు.

"జైలు నుంచి ప్రభుత్వాన్ని ఎందుకు నడపకూడదని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. అలా సర్కారును నడపవచ్చని వెల్లడించింది. ఫిబ్రవరిలో జరగాల్సిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను నవంబరులో నిర్వహించాలని ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేస్తున్నా. మహారాష్ట్రతోపాటు ఢిల్లీ ఎన్నికలు జరగాలని ఆకాంక్షిస్తున్నా. ఇంటింటికీ వెళ్లి ఓట్లడుగుతాను. నేను నిర్దోషినని నమ్మితేనే ఓట్లు వేయాలని ప్రజలను కోరుతాను. సుప్రీంకోర్టు నాకు బెయిలిచ్చింది. ప్రజాకోర్టులో ప్రజలే తీర్పునిస్తారు. నేను దోషినా? నిర్దోషినా? అనేదాన్ని ప్రజలే నిర్ణయిస్తారు. నేను, మనీశ్ సిసోడియా ప్రజాకోర్టునే ఆశ్రయిస్తాం. నా నిర్దోషిత్వంపై అంతిమన్యాయనిర్ణేతలు ప్రజలే. రాజీనామా నిర్ణయం నాకు నేను విధించుకుంటున్న అగ్నిపరీక్ష" అని ఉద్వేగంగా అన్నారు. బీజేపీయేతర పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో బీజేపీ కొత్త ఆటను ప్రారంభించిందని మండిపడ్డారు. కర్ణాటకలో సిద్దరామయ్య, కేరళలో పినరయి విజయన్, పశ్చిమబెంగాల్‌లో మమతాబెనర్జీపై కేసులు నమోదు చేశారన్నారు. "బీజేపీయేతర సీఎంలందరికీ నా విన్నపం ఏమిటంటే కేసులు నమోదుచేస్తే రాజీనామాలుచేయొద్దు" అని అన్నారు.

**బ్రిటిషర్లు కూడా ఊహించి ఉండరు**

దేశాన్ని రెండొందల ఏళ్లు పాలించిన బ్రిటిషర్లు కూడా భవిష్యత్తును ఊహించి ఉండరని కేజ్రీవాల్ వ్యంగ్యంగా అన్నారు. "బ్రిటిషర్లు భవిష్యత్‌లో తమకంటే క్రూరమైన పాలకులు భారత్‌లో ఉంటారని అస్సలు అనుకుని ఉండరు. 75ఏళ్ల స్వతంత్ర భారతంలో అది సాధ్యమైంది" అని బీజేపీని ఉద్దేశించి అన్నారు. జైలులో ఎన్నో పుస్తకాలు చదివానని, భగవద్గీతను ఎన్నోసార్లు పఠించానని, భగత్‌సింగ్ పుస్తకం (భగత్‌సింగ్ కీ జైల్ డైరీ)ను చదివానని చెప్పారు. "భగత్‌సింగ్ జైలులో ఉండగా.. తన మిత్రులకు, దేశ యువతకు ఎన్నో లేఖలు రాశారు. బ్రిటిష్ పాలకులు వాటిని సంబంధిత వ్యక్తులకు అందేలా చేశారు. నేను జైలు నుంచి లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఎన్నో లేఖలు రాశాను. నేను జైలులో ఉన్నందున ఢిల్లీ మంత్రి ఆతిషిని జెండావందనం చేసేందుకు అనుమతించాలని ఓ లేఖలో కోరా. స్పందన లేదు. కానీ నాకు హెచ్చరికలు వచ్చాయి. మరోమారు లేఖరాస్తే ములాఖత్‌లో కుటుంబ సభ్యులను కలిసే అవకాశం కూడా దక్కదని బెదిరించారు. నాతో ఒకసారి ములాఖత్ అయిన సందీప్ పాఠక్‌ను బ్లాక్‌లిస్టులో పెట్టారు. ఇంతటి నియంతృత్వం రాబోతుందని బ్రిటిషర్లు అప్పట్లో ఊహించి ఉండరు" అని కేజ్రీవాల్ అన్నారు. కేజ్రీవాల్ రాజీనామా నాటకం ఓ గిమ్మిక్కేనని కాంగ్రెస్ నేత సందీప్ దీక్షిత్ విమర్శించారు. "కేజ్రీవాల్ రాజీనామాకు మేము ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నాం. ఇప్పుడు గిమ్మిక్కుల్లో భాగంగా రాజీనామా ప్రకటన చేశారు. కేజ్రీవాల్ బెయిల్‌పై విడుదలయ్యాక ఆయనను సీఎంవోకు వెళ్లొద్దని, ఫైళ్లపై సంతకాలు చేయొద్దని సుప్రీంకోర్టు ఆదేశించింది. అలాంటి బెయిల్ షరతులను గతంలో ఏ సీఎం కూడా ఎదుర్కోలేదు"అని ఆయన అన్నారు. కేజ్రీవాల్ ప్రకటన పబ్లిసిటీ కోసం ఆడుతున్న నాటకమని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారి అన్నారు. సుప్రీంకోర్టు షరతులకు కట్టుబడే ఆయన రాజీనామా చేయాల్సి వస్తోందన్నారు. "ఆప్ అంటేనే అవినీతి పార్టీ అని దేశమంతా తెలుసు. పబ్లిసిటీ స్టంట్‌తో తన ఇమేజ్‌ను తిరిగి పొందాలని కేజ్రీవాల్ ప్రయత్నాలు మొదలుపెట్టారు" అని అన్నారు.



## హయత్ నగర్ కార్పొరేటర్ జీవన్ రెడ్డిని ఘనంగా సన్మానించిన సాయి పద్మావతి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

### గణపతి సన్నిధానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 15

హయత్ నగర్ సాయి పద్మావతి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్ లో నెలకొల్పిన వినాయకుని మండపంలో ప్రత్యేక పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హయత్ నగర్ కార్పొరేటర్ జీవన్ రెడ్డి వారికి సాదర ఆహ్వానం పలుకుతూ వారిని సభ్యులు ఘనంగా సన్మానించారు ,సాయి పద్మావతి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సాయి పద్మావతి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ బండారు సుధాకర్ రెడ్డి ,సెక్రటరీ కె పూర్ణచంద్రరావు, ట్రెజరర్ శ్రీనివాస్ గౌడ్, గౌరవ సలహాదారులు పి బలవంత రెడ్డి, బి యాదగిరి గౌడ్, ప్రెసిడెంట్ బాల కోటిరెడ్డి, ముఖ్య సలహాదారులు మహేందర్ రెడ్డి, పద్మావతి కాలనీ ప్రజలు మహిళలు చిన్నపిల్లలు భారీ సంఖ్యలో పాల్గొని అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు



## ఇన్వెంటర్ రెడ్ మెంట్ షోరూము ను ప్రారంభించిన విప్.

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 15:

జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం లోని కట్లకుంట గ్రామా వాసుడైన శ్రీపతి దామోదర్ జగిత్యాల పట్టణంలో నూతనంగా నెలకొల్పిన ఇన్వెంటర్ రెడ్ మెంట్ షోరూము ను ఆదివారం రోజున ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యుడు ఆది శ్రీనివాస్, జగిత్యాల శాసనసభ్యుడు సంజయ్ కుమార్ వీరిద్దరూ కలిసి ప్రారంభించారు. వీరితోపాటు జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడ్వాల జ్యోతి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వీరు కూడా షాపును సందర్శించి నిర్వహకులైన శ్రీపతి దామోదర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మేడిపల్లి మండలంలోని నాయకులు, ప్రముఖులు, దామోదర్ యొక్క స్నేహితులు ఈ సందర్భంగా దామోదర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.



## స్నేహ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నప్రసాదం పాల్గొన్న డాక్టర్ శ్వేతా ప్రియాంక- సుధీర్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 15చౌటుప్పల్ మున్సిపాలిటీ లో భవాని నగర్, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం దగ్గరలోని స్నేహ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ గణేష్ ఉత్సవాలలో పురస్కరించుకొని ఆదివారం రోజున మధ్యాహ్నం 12:00 గం.లకు పూజా కార్యక్రమంలో పాల్గొని అనంతరం అన్నప్రసాద పోషకులు డా శ్వేతా ప్రియాంక - సుధీర్ చేతుల మీదుగా అన్న ప్రసాదం చేయడం జరిగింది. మొగుదాల రమేష్ గౌడ్ - సాహితి నారెడ్డి రాజిరెడ్డి రచ్చ వెంకటరమణ - పద్మావతి ,బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్- వాణి గారు మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్ - పద్మావతి ఈ కార్యక్రమంలో మండపం దాత వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్ - లత విగ్రహ దాత 11 వ వార్డ్ కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు- గాయత్రి స్టేజ్ దాత గోశిక వినయ్ కుమార్ లడ్డు దాత అన్నెమోని పాండు చింతల దామోదర్ రెడ్డి, గుజ్జులా సురేందర్ రెడ్డి, దండ అరుణ్ కుమార్, మంచికంటి భాస్కర్, బొబ్బిల్ల మురళీ, మునుకుంట్ల జంగయ్య గౌడ్, చింతకింది అంజయ్య, యూత్ సభ్యులు గుజ్జులా శ్రీనివాస్ రెడ్డి, తూర్పునూరి మల్లేష్ గౌడ్, చింతల తిరుమల్ రెడ్డి, వరగంటి నరసింహ,మామిడి రాములు,మామిడి శివ కుమార్,పాలకుర్ల గణేష్, తోర్పునూరి పరమేష్, చింతల శశిందర్ రెడ్డి, వర్కల రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.



## తార్నాక లేబర్ అడ్డ ఆటో స్టాండ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 15 ....తార్నాక సెంటెన్స్ స్కూల్ సమీపం లో గణేష్ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. తార్నాక లేబర్ అడ్డ ఆటో స్టాండ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ జిల్లా కార్యదర్శి మల్లికంటి వీరన్న దంపతులు హాజరై విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారిని శాలువాతో ఘనంగా కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మణికంఠ, చరణ్, మురళి, లేబర్ అడ్డ నాయకులు ఆటో మల్లయ్య, పెయింటర్ రాజు, వెంకన్న, కనకరాజు, శ్రీనివాస్, విజయ్, నరేష్ నాయక్, స్వామి, సందీప్, ఆటో రవి,లక్ష్మణ్, మల్లీ కంటి మహేష్, మణికంఠ, రమాదేవి, శ్రీదేవి, ఎం స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

## వరద సాయంపై వ్యతిరేకతనా... లేక ప్రభుత్వ, యాజమాన్య విధానాలపై వ్యతిరేకతనా

### -అంతుచిక్కని కార్మికుల నాడి -



మందమర్రి సెప్టెంబర్ 15: వార్త మిర్రర్ ప్రతినిధి సింగరేణిలో ప్రకృతికి విరుద్ధంగా కార్మికులు భూగర్భంలోకి వెళ్లి దినదిన గండంగా పనిచేస్తూ రక్తాన్ని చెమటగా మార్చి దేశానికి వెలుగులు నింపుతున్నారు. ఈ క్రమంలో ఎందరు బంధువులు ఉన్నా తన పని వద్ద తోటి పనివారే ఒకరికి ఒకరు సహాయం చేసుకుంటూ పని చేసుకుంటున్నారు. అందుకే కోల్ బెల్ట్ ప్రాంతాల్లో భిన్నత్వంలో ఏకత్వాన్ని సూచిస్తూ కలిసిమెలిసి ఒకరికొకరు సాయం అందిస్తూ ఉంటారు. దేశంలో ఎక్కడ విపత్తులు వచ్చిన కూడా బొగ్గు గని కార్మికులు గతంలో ఎన్నోసార్లు వారి వేతనంలో నుండి ఎంతో కొంత సాయం అందిస్తూ సంస్థ పేరును కాపాడుతూ ప్రభుత్వానికి కూడా బాసటగా నిలిచిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అలాగే సంస్థ పరిరక్షణ కోసం పోరాటం చేసిన సందర్భాలు సైతం అనేకం ఉన్నాయి. అలాంటి కార్మికులు నేడు వరద సాయంపై తమ వ్యతిరేకతను తెలియజేస్తూ వినతి పత్రాలు ఇస్తూ సోషల్ మీడియా వేదికగా తమ యొక్క నిరసనను వ్యక్తం చేస్తున్నారు. ఎందుకీ వ్యతిరేకతసంస్థను కాపాడుకోవడానికి పోరాటాలలో ఎంత ముందు ఉంటారో ప్రకృతి వైపరీత్యాలు ఇతర పరిస్థితుల్లో సహాయం అందించడంలో సింగరేణి కార్మికులు వెనక్కు తగ్గిన సందర్భాలు లేవని చెప్పుకోవచ్చును. ఇంతలా సహాయం చేస్తున్న కార్మికులు ఎప్పటినుండో యాజమాన్యాన్ని ప్రభుత్వాన్ని ఆదాయపన్ను మినహాయించాలని కోరుతున్న పట్టించుకోకపోవడం సంస్థకు రావలసిన బకాయిలను ఇచ్చి సంస్థను ఆర్థికంగా బలోపేతం చేయలేక పోవడంతోపాటు చిరకాల కోరిక అయిన సొంతింటి కల నెరవేర్చక పోవడం, మారు పేర్ల అంశంతో పాటు గని ప్రమాదాల్లో కార్మికులు చనిపోయినప్పుడు ప్రభుత్వపరంగా ఎలాంటి ఆర్థిక సాయం చేయకపోవడం వంటి అంశాలు కార్మికులను బాగా కలిచి వేస్తున్నాయి. ప్రభుత్వాలు ఏవి ఉన్నా సంస్థను ఒక ఏటీఎం కార్డు లాగే చూస్తున్నాయి తప్ప కార్మిక సమస్యలను పట్టించుకోవడంలేదని కార్మికులు కష్ట కాలంలో ఉంటే ఏ ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడంలేదని, చివరకు గత ఆర్థిక సంవత్సరం గడిచి ఐదు నెలలు దాటుతున్న కార్మిక సంఘాలు మొత్తుకుంటున్న ఇప్పటివరకు సంస్థ లాభాలను ప్రకటించకపోవడం వాటా ఇవ్వకపోవడం వంటి అంశాలే కాక ఎన్నికలప్పుడు తమ అవసరాల మేరకే బార్డర్లో సైనికులు అంటూ పోల్చే నాయకులు కష్ట కాలంలో ఎవరు ఆదుకోకపోవడంతో చివరకు తాము ఎన్నుకున్న గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు సైతం లేఖ రాసిన కార్మికులకు తెలియజేయకపోవడం వంటి వాటిపై కార్మికులు పూర్తిస్థాయి అసంతృప్తితో ఉన్నారు కార్మికుల వేతనాలనుండి ఒకరోజు బేసిక్ రికవరీ చేయాలంటే కార్మికుని అనుమతి లేకుండా, మీకు మీరే నిర్ణయం తీసుకుని మా వేతనాలలో నుండి రికవరీ ఎలా చేస్తారని సోషల్ మీడియా వ్యాప్తంగా నిరసన వ్యక్తం చేస్తుంటే గెలిచిన సంఘాలు ఇప్పటివరకు కూడా మౌనం పాటిస్తూ ఉండడం కార్మికులకు మింగుడు పడడం లేదు. ఇప్పటికైనా గెలిచిన సంఘాలు యాజమాన్యం ప్రభుత్వం కార్మికులకు ఏ మేరకు కార్మికుల మెప్పు పొంది రికవరీ చేస్తారా లేదా వెనక్కు తగ్గి కార్మికుల అభీష్టం మేరకు బాక్సులు ఏర్పాటు చేస్తారో వేచి చూడాలి.

## సాయుధ పోరాట తొలి తరం నాయకుడు వాకిటి సాయి రెడ్డి



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతిదిని సెప్టెంబర్ 15చౌటుప్పల్ మండలం మసీదు గూడెం గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వార్షికోత్సవాల సందర్భంగా సాయుధ పోరాట యోధుడు వాకిటి సాయి రెడ్డి స్థూపం వద్ద సిపిఐ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా నల్గొండ జిల్లా కార్యదర్శిలు గోదా శ్రీరాములు నెల్లికంటి సత్యం లో హాజరై ఆయన స్థూపానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాయి రెడ్డి దళములో ప్రత్యక్షంగా పనిచేసే భూస్వాముల వ్యతిరేకంగా, భూమి భుక్తి విముక్తి కోసం పోరాటాలు నిర్వహించి అనేక మార్లు జైలుకు వెళ్లిన చరిత్ర సాయి రెడ్డికి ఉన్నదని గుర్తు చేశారు. అదేవిధంగా ఈ ప్రాంత అభివృద్ధికై ఫిలాయి పల్లి కాలువ కై రైతుల పక్షాన నిలబడి నిరవధిక సమ్మె చేసి పాలకవర్గాలను మెడలు వంచి ఆ ప్రాంత గ్రామ గ్రామానికి కాలువలను తవ్వే వరకు అధికారుల వెంటబడి సాధించారని అన్నారు. సాయుధ పోరాట యోధులకు పెన్షన్ కు అర్హత ఉన్న నిజాయితీగా పెన్షన్ కు కూడా దరఖాస్తు చేయకుండా నికార్సైన కమ్యూనిస్టుగా జీవించారని మాట్లాడారు. ఆయన ఆశయాలు ఆయన కలలుగన్న సమ సమాజం కోసం ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కే శ్రీనివాస్,సిపి ఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చన గోని గాలయ్య, సిపిఐ మండల కార్యదర్శులు పల్లె శేఖర్ రెడ్డి,దుబ్బాక భాస్కర్, కలకొండ సంజీవ,సిపిఐ పట్టణ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, పిల్లి శంకర్,కొండూరు విప్లవ్, బద్దుల సుధాకర్, సిపిఎం నాయకులు మాజీ ఎంపీపీ మరి రాంరెడ్డి, వాకిటి అమర్నాథ్ రెడ్డి, ఉడుత రామలింగం, టంగుటూరి రాములు, రొండి నరసింహ, దాసరి అంజయ్య, డి యాదయ్య, కే పాపయ్య, రోషినిగారి అంజయ్య, మహంకాళి, మసీదు గూడెం మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి,సాయిరెడ్డి కుటుంబ సభ్యులు,సిపిఐ పార్టీ నాయకులు ప్రజాసంఘా నాయకులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి అసెంబ్లీలో తీర్మానం చేసి మాట నిలబెట్టుకోవాలి - గోపి రజక

### అన్నారంలో కమ్యూనిటీ హాల్కు ఎకర భూమి కేటాయించాలి - సి.వెంకటప్ప



వికారాబాద్, సెప్టెంబర్ 15(వార్త మిర్రర్):వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలం అన్నారంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సి.అశోక్ , జిల్లా సంయుక్త కార్యదర్శి సి.వెంకటయ్య అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేసిన ఎస్సీ రిజర్వేషన్ అవగాహన సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక హాజరై మాట్లాడుతూ ఓటమే ఎరుగని నాయకుడిగా రాష్ట్రంలోని అన్ని కులాల పట్ల సంపూర్ణ అవగాహన ఉన్న వారు రజక కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చాలని 2016 డిసెంబర్ 26న అసెంబ్లీలో మాట్లాడటం చాలా సంతోషకరమైన విషయం కానీ నేడు వారే ముఖ్యమంత్రి హోదాలో ఉన్నారు కావున తక్షణమే అసెంబ్లీలో తీర్మానం చేసి అన్నమాటను నిలబెట్టుకోవాలని కోరారు.అదేవిధంగ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ కలలను సాకారం చేయాలని అన్నారు. జిల్లా సంయుక్త కార్యదర్శి సి.వెంకటయ్య మాట్లాడుతూ అన్నారంలో బట్టలు ఉతకడానికి సుదూర ప్రాంతాలకు వెళ్లవలసి వస్తుంది కావున అందుబాటులో ధోభీ ఘాట్, కమ్యూనిటీ హాల్ కు ఎకర భూమి కేటాయించి నిధులు మంజూరు చేసి నిర్మించాలని కొడంగల్ ఎమ్మెల్యే ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ని కోరారు.కొడంగల్ నియోజకవర్గంలో ఉన్న ప్రతి మండల కేంద్రంలో ఆధునిక ధోభీ ఘాట్లతో పాటు చాకలి ఐలమ్మ ఆత్మగౌరవ భవనాలు నిర్మాణం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిస్ రాములు, గడ్డమీది రాములు,సందుల వెంకటయ్య,కథాంశాన్ని,పెద్ద వెంకటయ్య, శ్రీనివాస్,కె.ఎల్లప్ప,చిన్న వెంకటప్ప,గడ్డం కాశప్ప, మేస్త్రి బందెప్ప, ఇందిరమ్మ,కె.ఆశప్ప,కె. ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## విశ్వ సేవక్ యూత్ ఆధ్వర్యంలో గణనాథుని మండపం వద్ద కుంకుమార్చన

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిది సెప్టెంబర్ 15

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని 12 వ వార్డు కంచర కుంట్ల కాలని విశ్వ సేవక్ యూత్ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతిష్టించిన గణనాథుని మండపం వద్ద ఆదివారం రోజున కుంకుమార్చన పూజ కార్యక్రమాన్ని స్థానిక మహిళలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కుంకుమ అర్చన దైవ కార్యక్రమాన్ని నిర్వహించి, స్వామివారి దయతో ప్రజలందరూ అష్టఐశ్వర్యాలతో, ఆయుఆరోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో పాక పద్మ,పిల్లి భవాని, చింతపల్లి సరిత,కనకమోని స్వాతి,కంచరకుంట్ల లావణ్య,గుంజి కవిత,బొమ్మగోని వసంత, రాపోలు వెంకటరమణ,చెరుకు సుజాత,భయ్య దేవకి,వీరవల్లి విజయలక్ష్మి,పగిల్ల దుర్గాభవని మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ముదిరాజ్ యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

### అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్సై జగన్

సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 15:( వార్త మిర్రర్)

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ముదిరాజ్ యువజన సంఘం ఆధ్వర్యంలో గణనాథుని నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్న ప్రసాద వితరణ దాతలుగా గట్టు రాములు ముత్తమ్మ అలాగే కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్సై జగన్ విచ్చేసి పూజా కార్యక్రమాల్లో పాల్గొని ప్రారంభించడం జరిగింది, అనంతరం ఆయన చేతుల మీదుగా వృద్ధులకు వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో ముదిరాజ్ యువజన సంఘం అధ్యక్షులు పులమోని లింగస్వామి ముదిరాజ్ కమిటీ సభ్యులు ఏనుగు నాగరాజు వనమోని వెంకటేష్ గట్టు శ్రీను గాలయ్య చెక్క కిరణ్ చిరంజీవి సత్యనారాయణ సురేష్ రమేష్ గణేష్ దశరథ దుర్గం లింగస్వామి తదితరులు పాల్గొన్నారు



## ప్రమాణస్వీకారానికి తరలిన కాంగ్రెస్ నేతలు

మందమర్రి సెప్టెంబర్ 15: వార్త మిర్రర్ ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నూతన రథసారథి, టీపీసీసీ నూతన అధ్యక్షుడు బొమ్మగాని మహేష్ కుమార్ గౌడ్ ప్రమాణ స్వీకార మహోత్సవానికి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపెల్లి ఎంపీ వంశీకృష్ణ ల ఆదేశాల మేరకు హైదరాబాద్ లోని నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరై, నూతన పిసిసి అధ్యక్షుల ప్రమాణ స్వీకారం చేసిన మహేష్ కుమార్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలపడం జరిగిందన్నారు. ముందుగా మహేష్ కుమార్ గౌడ్ ని కలిసి, ఆయనకు శుభాకాంక్షలు తెలిపి, వారి వెంట గన్ పార్క్ వెళ్లి, అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి, అనంతరం ర్యాలీగా గాంధీభవనం చేరుకొని, అక్కడ ప్రమాణ స్వీకారం మహోత్సవంలో పాల్గొనడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం బీసీ సామాజిక వర్గానికి చెందిన మహేష్ కుమార్ గౌడ్ ను పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవిలో నియమించినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోత్కు సుదర్శన్, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు ఎండి ఆఫీస్, యువజన కాంగ్రెస్ నాయకులు ఉదయ్, శ్రీధర్, నిజాం, రాజు, రమేష్, జనార్దన్ లు పాల్గొన్నారు.



## వినాయక నవరాత్రి ఉత్సవాలు పాల్గొన్న ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 15... వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా గణపతి మండపాన్ని ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి దర్శనం చేసుకున్నారు. అనంతరం గణపతి ఉత్సవ కమిటీ వారు జేఏసీ చైర్మన్ శాలువతో సత్కరించారు.ఈ సందర్భంగా కొత్తపల్లి తిరుపతి మాట్లాడుతూ హిందువులు ఏ కార్యక్రమం చేసిన ముందుగా గణపతి పూజ తోనే ప్రారంభిస్తారని గుర్తు చేశారు. ఈ నవరాత్రులు అందరూ భక్తిశ్రద్ధలతో వినాయకుని పూజించి చివరి రోజున గంగమ్మ ఒడిలోకి చేరుస్తారు అన్నారు తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వినాయకుని కోరుకున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నరసింహ ,కరాటే రాజు ,చిన్ని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో రాజకీయ జోక్యంతో సంస్థ మునగడకే ప్రమాదం

మందమర్రి సెప్టెంబర్ 15: వార్త మిర్రర్ ప్రతినిధి

సింగరేణిలో జరుగుతున్న పరిణామాల గురించి పత్రికలలో వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. గత టిఆర్ఎస్ పార్టీ హయాంలో ఒక పార్లమెంట్ సభ్యుడు ఫోన్ చేస్తే ఎత్తలేదని చీఫ్ మెడికల్ ఆఫీసర్ ను ట్రాన్స్ఫర్ చేయడంతో భయపడిన అధికారులు పాలనా నిబంధనలను గాలికొదిలేసి ప్రజా ప్రతినిధులు అడుగులకు మడుగులు ఒత్తడంతోనే పాలన సాగించారు. దీని ప్రభావం ఉత్పత్తి ఉత్పాదకత మీద పడడంతో పనులన్నీ అవుట్సోర్సింగ్ కు అప్పజెప్పడం మొదలుపెట్టారు. దీని ప్రభావం కార్మికుల సమస్యల పరిష్కారం మీద కూడా పడి యాజమాన్యం గుర్తింపు సంఘం మాట కూడా ఖాతరు చేయకుండా, సింగరేణి యాజమాన్యం కేవలం ముఖ్యమంత్రి చెబితేనే సమస్యలు పరిష్కారం అయ్యే స్థితికి నెట్టబడి ఫలితంగా కార్మికులలో కార్మిక సంఘాల పట్ల చివరికి టీఆర్ఎస్ పార్టీ మీద కూడా పడి అసెంబ్లీ ఎన్నికలలో కోల్ బెల్ట్ ఏరియాలోని అన్ని స్థానాల్లో టిఆర్ఎస్ ఓడిపోయింది. ఈ పరిణామాలను ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సరిగా అర్థం చేసుకున్నట్లు కనబడడం లేదు. ప్రజాప్రతినిధులతో పాటు గుర్తింపు సంఘంపై అసంతృప్తి చెందడం వల్లే డైరెక్టర్ (పా) ను బాధ్యతల నుండి తప్పించామని చైర్మన్ ద్వార పత్రికల ద్వారా తెలిపారు. అంటే సింగరేణిలో పోతరాజులు మళ్లీ వస్తున్నాయనే ఆందోళన కార్మికులలో వ్యక్తం అవుతున్నది. పాలసీ విధానాల వరకే ప్రభుత్వం పరిమితమైతే అది సింగరేణి పరిశ్రమ



అభివృద్ధికి ఆరోగ్యకరమైన కార్మికుల ఉద్యమానికి కూడా మంచిది. అలా కాకుండా రోజువారి పాలనలో కాంట్రాక్టర్లు ప్రజాప్రతినిధులు, పైరవీకారుల జోక్యం పెరిగితే గతంలో ఉన్న పరిస్థితి ఉత్పన్నమయ్యే ప్రమాదం ఉన్నదని సిఐటియుగా మేము అభిప్రాయపడుతున్నాము. ఇది పారిశ్రామిక సంబంధాలకు, ఉత్పత్తికి ఆటంకం కలిగి పరిశ్రమ మునగడకు కార్మిక శ్రేయస్సుకి మంచిది కాదని ఈ విషయమై కార్మిక వర్గం చైతన్యం కావాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు పేర్కొన్నారు.

# సగరులు రాజకీయంగా ఎదిగేందుకు సహకారం అందిస్తా: డీకే అరుణ

## విద్యార్థుల ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవం లో హాజరైన ఎమ్మెల్యే యెన్నం

మహబూబ్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 15 సగరులు రాజకీయంగా ఎదిగేందుకు తన పూర్తి సహాయ సహకారాలను అందిస్తానని మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యులు డీకే అరుణ హామీ ఇచ్చారు. ఏ వర్గాలైన ఉన్నత స్థాయిలో నిలవాలంటే ఉన్నత చదువులే కారణం అవుతాయని అభిప్రాయపడ్డారు. సగర సేవా సమితి, మహబూబ్నగర్ జిల్లా సగర సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మహబూబ్నగర్లోని ఏనుగొండ సగర భవనంలో నిర్వహించిన సగర విద్యార్థుల కు ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సమాజంలో వేలునుకొని ఉన్న రుగ్మతల తొలగింపుకు ఉన్నత చదువులే కారణమవుతాయని ఆమె అన్నారు. భవిష్యత్తు తరాలు ఆశించిన స్థాయిలో మారాలంటే అక్షర జ్ఞానంతోనే మొదలు పెట్టాలని ఆమె సూచించారు. సగరుల అభ్యున్నతి కోసం కుల సంఘం చేస్తున్న కృషి అభినందనీయమని ఆమె అన్నారు. సగరులు రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఉందని, భవిష్యత్తులో సగరుల రాజకీయ ఎదుగుదలకు తన పూర్తి సహాయ సహకారాలను అందిస్తానని హామీ ఇచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సగరులు పోటీ చేసేందుకు ముందుకు రావాలని సూచించారు. గౌరవ అతిథిగా హాజరైన మహబూబ్నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సగరులు ఆర్థికంగా వెనుకబాటులో ఉన్నారని, ప్రభుత్వపరంగా సగరులకు కావాల్సిన సహకారాన్ని అందించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు తమ ప్రతిభ పాటవాలను మరింత ప్రదర్శించి ఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు. తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ రిజర్వేషన్ల పై ఆధారపడకుండా ప్రతిభా పాటవాలతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సగరుల హక్కుల సాధన కోసం రాష్ట్ర సగర సంఘం నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. భవిష్యత్తులో సగరులు బి సి డి లో నుంచి ఏలోకి మారెందుకు ఉద్యమించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. త్వరలోనే రాష్ట్రస్థాయిలో సగర విద్యార్థుల కు ప్రతిభ పురస్కారాల




ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. భవిష్యత్తు ఉన్నతి కోసం సగరులు మరింత ఐక్యతను చాటాల్సిన అవసరం ఉందని తెలిపారు. సగర సేవా సమితి అధ్యక్షులు పర్వతాలు సగర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సగర సంఘం చీఫ్ అడ్వైజర్ ఆర్.బి ఆంజనేయులు సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు బుడ్డన్న సగర, జిల్లా అధ్యక్షులు సాయి ప్రనిల్ చందర్ సగర, మాజీ రాష్ట్ర అధ్యక్షులు బంగారు నరసింహ సగర, రిటైర్డ్ అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్ నగర్, సగర సేవా సమితి ప్రధాన కార్యదర్శి నారాయణ సగర, కోశాధికారి గోపాల్ సగర, ప్రేమ్ సాగర్, ఉదయ్ సాగర్, అడ్వకేట్ హనుమంతు సాగర్, మూసాపేట్ మాజీ జెడ్పిటిసి ఇంద్రయ్య సగర, బిజెపి సీనియర్ నాయకులు దేవన్న సగర, సగర యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి సవారీ సత్యం సగర, బిసి సమాజ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస సాగర్, చుక్కల చంద్ర శేఖర్ సాగర్, చంద్ర మోహన్ సాగర్, ఉపాధ్యాయులు శ్రీనివాస్ సాగర్, సుధాకర్ సగర తదితరులు పాల్గొన్నారు.


# సింగరేణిలో రాజకీయ జోక్యంతో సంస్థ మునగడకే ప్రమాదం

మందమర్రి సెప్టెంబర్ 15: వార్త మిర్రర్ ప్రతినిధి

సింగరేణిలో జరుగుతున్న పరిణామాల గురించి పత్రికలలో వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. గత టిఆర్ఎస్ పార్టీ హయాంలో ఒక పార్లమెంట్ సభ్యుడు ఫోన్ చేస్తే ఎత్తలేదని చీఫ్ మెడికల్ ఆఫీసర్ ను ట్రాన్స్ఫర్ చేయడంతో భయపడిన అధికారులు పాలనా నిబంధనలను గాలికొదిలేసి ప్రజా ప్రతినిధులు అడుగులకు మడుగులు ఒత్తడంతోనే పాలన సాగించారు. దీని ప్రభావం ఉత్పత్తి ఉత్పాదకత మీద పడడంతో పనులన్నీ అవుట్సోర్సింగ్ కు అప్పజెప్పడం మొదలుపెట్టారు. దీని ప్రభావం కార్మికుల సమస్యల పరిష్కారం మీద కూడా పడి యాజమాన్యం గుర్తింపు సంఘం మాట కూడా ఖాతరు చేయకుండా, సింగరేణి యాజమాన్యం కేవలం ముఖ్యమంత్రి చెబితేనే సమస్యలు పరిష్కారం అయ్యే స్థితికి నెట్టబడి ఫలితంగా కార్మికులలో కార్మిక సంఘాల పట్ల చివరికి టీఆర్ఎస్ పార్టీ మీద కూడా పడి అసెంబ్లీ ఎన్నికలలో కోల్ బెల్ట్ ఏరియాలోని అన్ని స్థానాల్లో టిఆర్ఎస్ ఓడిపోయింది. ఈ పరిణామాలను ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సరిగా అర్థం చేసుకున్నట్లు కనబడడం లేదు. ప్రజాప్రతినిధులతో పాటు గుర్తింపు సంఘంపై అసంతృప్తి చెందడం వల్లే డైరెక్టర్ (పా) ను బాధ్యతల నుండి తప్పించామని చైర్మన్ ద్వార పత్రికల ద్వారా తెలిపారు. అంటే సింగరేణిలో పోతరాజులు మళ్లీ వస్తున్నాయనే ఆందోళన కార్మికులలో వ్యక్తం అవుతున్నది. పాలసీ విధానాల వరకే ప్రభుత్వం పరిమితమైతే అది సింగరేణి పరిశ్రమ అభివృద్ధికి ఆరోగ్యకరమైన కార్మికుల ఉద్యమానికి కూడా మంచిది. అలా కాకుండా రోజువారి పాలనలో కాంట్రాక్టర్లు ప్రజాప్రతినిధులు, పైరవీకారుల జోక్యం పెరిగితే గతంలో ఉన్న పరిస్థితి





ఉత్పన్నమయ్యే ప్రమాదం ఉన్నదని సిఐటియుగా మేము అభిప్రాయపడుతున్నాము. ఇది పారిశ్రామిక సంబంధాలకు, ఉత్పత్తికి ఆటంకం కలిగి పరిశ్రమ మునగడకు కార్మిక శ్రేయస్సుకి మంచిది కాదని ఈ విషయమై కార్మిక వర్గం చైతన్యం కావాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు పేర్కొన్నారు.

# మూఢనమ్మకాలు జన జీవనానికి ప్రమాదం:ప్రొఫెసర్ కె.నాగేశ్వర్

## సైంటిఫిక్ టెంపర్ ను అలవాటు చేసుకోవాలి

## ఘనంగా ముగిసిన జెవివి రాష్ట్ర మహాసభలు

కాప్రా,వార్త మిర్రర్,సెప్టెంబర్15:సైన్స్,రీజియన్స్ వేర్వేరు మార్గాల్లో ప్రయాణిస్తాయని,ప్రజల విశ్వాసాలను గౌరవిస్తూ శాస్త్రీయ విశ్వాసాలను కలిగించడమే జెవివి పని అని ప్రొఫెసర్ నాగేశ్వర్ రావు అన్నారు.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాఏ.ఎస్.రావు నగర్ లోని అణుపురం కమ్యూనిటీ హాలులో జనవిజ్ఞాన వేదిక 5వ రాష్ట్ర మహా సభలు ఆదివారం రెండో రోజు నూతన కమిటీని ఏకంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సమావేశంలో 8 తీర్మానాలను ఆమోదించారు.ముగింపు ఉపన్యాసం ప్రొఫెసర్ కె.నాగేశ్వరరావు,విద్యాశాఖ ప్రిన్సిపాల్ కమిషనర్ బుర్ర వెంకటేషం హాజరయ్యారు.మతం, సైన్స్,మధ్య యుద్ధం సృష్టించొద్దు,ప్రజా సైన్స్ కార్యకర్తలకు సహనం ఓపిక ఉండాలి అన్నారు.సైన్స్ చెబితే అది ఆటోమేటిక్ గా మూఢత్వం అవుతుంది అన్నారు.సైన్స్ నిరంతరం రియల్టీని నేర్పుతుంది అన్నారు.కాలక్రమేణా కొన్ని నమ్మకాలు సన్నగిల్లుతున్నాయి అన్నారు.ఇతరుల నమ్మకాన్ని గౌరవించే సంస్కారం నేర్చుకోవాలి అన్నారు. మూఢనమ్మకాలు జన జీవనానికి ప్రమాదం అని,దీని పై పోరాడాలి అన్నారు.సైన్స్ పెరుగుతున్న కొద్దీ ప్రజలే మారతారు అన్నారు.సైన్స్ ఇనిస్టిట్యూశన్స్ ప్రజలకు దూరం అయ్యాయి అన్నాడు.సైన్స్ ను ప్రజలకు అందకుండా చేస్తున్న ధోరణులపై ఫైట్ చేయాలి అన్నారు.ఆధారం లేని ఆలోచనలు సమాజంలో తిరుగుతున్నాయని అన్నారు.విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం మాట్లాడుతూ ఎదువుతున్న భారత దేశంలో సైన్స్ టెంపర్ లేకపోతే మూఢ,అంధ విశ్వాసాలు ఉంటాయి అన్నారు.మనిషి తన విజ్ఞానాన్ని అర్థం చేసుకుని ముందుకు వెళ్ళాలి అని తెలిపారు.అనవసరపు ఖర్చులతో చేసే పండుగలపై ప్రశ్నించే పనులు చేయాలి అని,విద్యార్థుల మైండ్ లో ఇలాంటి పనుల గురించి ఆలోచన తీసుకురావాలి అంన్నారు.ఆలోచన,విధానాలు వేర్వేరుగా ఉంటాయి అని తెలిపారు.అందరూ సైంటిఫిక్ టెంపర్ ను అలవాటు చేసుకోవాలి అన్నారు.పాజిటివ్ ను పాజిటివ్ గా నెగటివ్ ను నెగటివ్ గా ప్రజల్లోకి తీసుకెళ్లాలి అన్నారు.సైన్స్ టూల్ లాంటిది అన్నారు. సైంటిఫి బేసిన్ తో పెరుగుతున్న ఆకృత్యాలను ప్రశ్నించాలి అన్నారు.సైంటిఫిక్ పేటెంట్ల ద్వారా దోపిడీ జరుగుతుందని,ఫార్మాస్యూటికల్ కంపెనీలు చాలా అకృత్యాలు చేస్తున్నాయి అన్నారు.ప్రపంచంలో ఉన్న అన్ని కంపెనీలకు వచ్చే లాభాల్లో 90 శాతం 1 శాతం వర్గాల జేబుల్లోకి వెళ్తుంది అన్నారు.ధనికుల చేతిలో సైన్స్ బందీ కాకుండా చూడాల్సిన అవసరం ఉంది అన్నారు.సైన్స్ పేరుతో ప్రజలకు లాభం చేసే పనులకు ఆటంకం కలిగించొద్దు అన్నారు.ప్రజల నమ్మకాన్ని హార్ట్ చేయొద్దు అన్నారు. జేవివి నాయకుల ప్రెస్ మీట్...విద్యారంగం, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా చాలా యాక్టీవ్ గా పని చేస్తోంది అని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కోయ వెంకటేశ్వరరావు అన్నారు.అణుపురం కమ్యూనిటీ




హాలులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పలువురు మాట్లాడారు.జిల్లాల్లో టీచర్స్ కు ట్రైనింగ్ కూడా ఇస్తున్నామని తెలిపారు. విద్యారంగం,విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నాం అన్నారు.వివిధ రంగాల్లో కూడా పని చేస్తున్నామని తెలిపారు.జేవివి మాజీ అధ్యక్షులు అందే సత్యం మాట్లాడుతూ అక్షరాశ్యతకు కృషి చేస్తున్నామని,నేడు తెలంగాణ లో 70 శాతానికి పైగా పెరిగింది అన్నారు.నేడు చేతబడులు తగ్గాయని, హత్యలు,మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పని చేస్తున్నామని తెలిపారు.పోలీస్ శాఖ సహకారంతో కలిసి ముందుకు వెళ్తున్నామని తెలిపారు.విద్యా శాస్త్రీయత పెరిగితే ప్రపంచం తో పోటీ పడవచ్చు అన్నారు.పబ్లిక్ హెల్త్ ను ఇంకా మెరుగుపర్చాల్సిన అవసరం ఉంది అన్నారు.ఈ పబ్లిక్ హెల్త్ కోసం బడ్జెట్ లో కేటాయింపులు పెంచాలి అన్నారు.హైడ్రాను జేవివి అభినందిస్తుంది అని,పేదలకు ప్రత్యామ్నాయం చూపించాలి అన్నారు.ప్రొఫెసర్ బిఎన్ రెడ్డి మాట్లాడుతూ 36 ఏండ్లుగా జేవివి చేస్తున్న కార్యక్రమాలకు గుర్తింపు ఉంది అన్నారు.అగ్రికల్చర్, సైన్స్,ఎన్విరాన్మెంట్ లాంటి సమస్యలపై పని చేస్తున్నామని తెలిపారు.జేవివి లాంటి సంస్థలు దేశంలో 40 వరకు ఉన్నాయి అన్నారు.దాదాపు 6.5 లక్షల పిల్లలకు చెక్ ముఖి ద్వారా అవగాన కల్పించామని తెలిపారు.జేవివి ఉపాధ్యక్షులు రమాదేవి మాట్లాడుతూ ప్రజారోగ్యంపై జేవివి పెద్ద ఎత్తున ప్రోగ్రామ్స్ చేస్తుంది అన్నారు.చేప మందు తీసుకోవడం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదు అని నిరూపించినట్టు తెలిపారు.వైద్యం పేద ప్రజలకు అందుబాటులో లేదని,పటిష్ట పర్చాల్సిన అవసరం ఉంది అన్నారు.కార్పొరేట్ ను నియంత్రించి,ప్రజలకు పబ్లిక్ హెల్త్ అందేలా చూడాలి అన్నారు.ప్రభుత్వ హాస్పిటల్స్ ను అభివృద్ధి చేయాలి అన్నారు. ప్రజారోగ్యంపై భవిష్యత్ లో పని చేస్తామని తెలిపారు. చెక్ ముఖి ఎడిటర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రజల్లో సైంటిఫిక్ టెంపర్ ను కలిగించడం ప్రాథమిక కర్తవ్యం అన్నారు.చెక్ ముఖి బుక్ లో అన్ని రకాల వివరాలు ఉన్నాయని,ఇది లార్జెస్ట్ సర్కులర్ సైన్స్ మంత్లీ గా ఉంది అన్నారు.విద్యార్థుల్లోకి సైన్స్ ను తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు.అనంతరం జనవిజ్ఞాన వేదిక 5వ రాష్ట్ర మహాసభలలో ప్రతినిధుల ఆమోదించిన తీర్మానాలు.మూఢ నమ్మకాల నిరోధక చట్టాన్ని తెలంగాణ రాష్ట) ప్రప్రభుత్వం తీసుకురావాలి.



# టీపీసీసీ చీఫ్ ను కలిసిన శ్రీరామ్ శివకుమార్

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ సెప్టెంబర్ 15 .....నూతనంగా టీపీసీసీ అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ గాంధీభవన్ లో జరిగిన ప్రమాణ స్వీకారానికి కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ, హైదరాబాద్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీరామ్ శివకుమార్ హాజరై శాలువాతో ఆయనను సత్కరించారు.



# టీఎస్ఐఐసీలు కాలనీలో ఘనంగా గణపతి హెూమం

కాప్రా,వార్త మిర్రర్,సెప్టెంబర్16:ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం టీఎస్ఐఐసీ కాలనీలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహా గణపతి హెూమం,చండీ హెూమం నిర్వహించారు.గత 32 సంవత్సరాలుగా ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.ఈ సంవత్సరం టి ఎస్ ఐ ఐ సి కాలనీ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ (ఎఫ్ వై ఏ) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అయోధ్య బాల రామ గణనాథుడు భక్తులను ఆకట్టు కుంటుంది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చందు,రాజశేఖర్, నారాయణ, బబ్బి, సదా, సుభాష్, నవీన్ ,శశి, రంగారెడ్డి శ్రీనివాస్, వెంకట్,శ్రీకాంత్, కిరణ్, భరత్ ,ప్రశాంత్, నీరజ్, సన్నీ,వీరారెడ్డి,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉప్పల లింగస్వామిని పరామర్శించిన

## ఇబ్రహీంపట్నం నియోజకవర్గం

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు

## మాదగోని జంగయ్య గౌడ్

సంస్థాన్ నారాయణపుర్, సెప్టెంబర్ 15( వార్త మిర్రర్):యాదాద్రి భువనగిరి జిల్లాసంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రానికి చెందిన ఉప్పల లింగస్వామి తండ్రి ఉప్పల పెద్దులు ఈనెల 7వ తేదినా అనారోగ్యంతో మృతి చెందాడు. వారి మరణ వార్త తెలుసుకొని లింగ స్వామి నివాసానికి వచ్చి పరామర్శించి పెద్దులు చిత్ర పటానికి పూల మాల వేసి నివాళు లర్పించి శ్రద్ధాంజలి ఘటించిన ఇబ్రహీంపట్నంనియోజకవర్గం కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు యండి. రహీం షరీఫ్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బైకని నరేందర్ యాదవ్ అందే నరేష్ యాదవ్, వైయస్ అర్ యువసేన నాయకుడు లొంగరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# మేకల కీర్తి అర్షకిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా గణనాథుని ఊరేగింపు

సికింద్రాబాద్,వార్త మిర్రర్ సెప్టెంబర్ 15... సికింద్రాబాద్ నియోజకవర్గం మధుర నగర్ కాలనీలో బిజెపి కార్యాలయంలో మేకల కీర్తి హర్షకిరణ్ ఆధ్వర్యంలో కొలువుదీరిన మట్టి గణనాధుని బిజెపి వాహనమునందు ఊరేగించి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన "ద్యాప నిఖిల్ రెడ్డి"

కల్వకుర్తి ఊర్కొండ సెప్టెంబర్ 15 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఊర్కొండ మండలంలోని నర్సంపల్లి గ్రామానికి చెందిన గంట సువర్ణమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న వెంటనే మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ద్వారా రూ"5000/ అందజేశారు. భవిష్యత్తులో కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అదేవిధంగా ఆ గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు వీరెడ్డి వెంకట్ రెడ్డి రూ"2000, మొత్తం రూ" 7000 బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీరెడ్డి వెంకట్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షుడు పాయిళ్ళ గోపాల్, నాయకులు వాగుల్ దాస్ రమేష్ గౌడ్, పులిమామిడి శ్రీశైలం, ప్రభాకర్,రాఘవేందర్, నిరంజన్, పీ.లక్ష్మయ్య, ఏ.లక్ష్మయ్య,జంగయ్య,కృష్ణ, మధు,గిరి,రామస్వామి, కాశయ్య, రఘు మారెడ్డి, పర్వతాలు,యాదయ్య,శేఖర్ రెడ్డి,లింగా రెడ్డి,అనిల్,భరత్ తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక చేయూత..."డిఎన్ఆర్"

కల్వకుర్తి ఊర్కొండ సెప్టెంబర్ వార్త మిర్రర్ ప్రతినిధి:- ఊర్కొండ మండలంలోని రాచాలపల్లి గ్రామానికి చెందిన అమరచింత నరసయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న వెంటనే మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ద్వారా రూ"5000/ అందజేశారు. భవిష్యత్తులో కుటుంబానికి అండగా ఉంటానని భరోసానిచ్చి బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మధురెడ్డి, అంజి యాదవ్, సందీప్, గణేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.





## బ్రిడ్జి పనులను పరిశీలించిన బిజెపి మాజీ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి

కల్వకుర్తి సెప్టెంబర్ 15 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి పట్టణంలో బిజెపి మాజీ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి పలు కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది. హైదరాబాద్ టు నంద్యాల జాతీయ రహదారి పనులను పరిశీలించారు. కల్వకుర్తి పట్టణ సమీపంలో బ్రిడ్జి నిర్మాణం పనులను నాణ్యతగా చేపట్టాలని త్వరగా పూర్తిచేసి ప్రజలకి అందుబాటులోకి తీసుకురావాలని సూచించాడు.పనుల నాణ్యతతో శరవేగంగా చేయించాలని కాంట్రాక్టర్ తో మాట్లాడడం జరిగింది. ప్రయాణికులకు ఇబ్బంది కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని తెలియజేశాడు.ఆయన వెంట బీజేపీ నాయకులు బీజేపీ పార్టీ సీనియర్ లీడర్ రాంభూపాల్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, రాఘవేందర్, చందు ముదిరాజ్, కృష్ణ గౌడ్, అభిలాష్ రెడ్డి, శేఖర్ రెడ్డి, శ్రీధర్,బాబీ, రవి రాథోడ్, ప్రశాంత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వినాయక మండపాలను సందర్శించిన మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి

కల్వకుర్తి సెప్టెంబర్ 15 వార్త మిర్రర్ ప్రతినిధి:- వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గాంధీ నగర్, విద్యా నగర్ లోని పలు గణేష్ మండపాలను మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి సందర్శించి గణనాథులకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఆచారి గారిని ఘనంగా సత్కరించారు. ఆ లంబోదరుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి ఆకాంక్షించారు. ఆయన వెంట బీజేపీ నాయకులు బీజేపీ పార్టీ సీనియర్ లీడర్ రాంభూపాల్ రెడ్డి,రామచంద్ర రెడ్డి, రాఘవేందర్, చందు ముదిరాజ్,కృష్ణ గౌడ్,అభిలాష్ రెడ్డి,శేఖర్ రెడ్డి, శ్రీధర్,బాబీ,రవి రాథోడ్,ప్రశాంత్ నాయకులు ఉన్నారు.

# సాయుధ పోరాటాన్ని బిజెపి వక్రీకరించాలని చూస్తుంది

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి

నల్గొండ జిల్లా వార్తా మిర్రర్ ప్రతినిధి...భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని బిజెపి వక్రీకరిస్తుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి అన్నారు ఆదివారం నల్గొండ పట్టణంలోని 20వ వార్డు పెద్ద బండ సెంటర్లో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సభ- ప్రజానాట్యమండలి శౌర్య యాత్ర బృందం చే కళా ప్రదర్శనలు నిర్వహించారు ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ దొరలు జాగిర్దారులు జమీందారులు గ్రామీణ ప్రజల మాన ప్రాణాలను దోచుకునే వారని అన్నారు. వారిపై చాకలి ఐలమ్మ ఆరుట్ల కమలాదేవి మల్లు స్వరాజ్యం లాంటి వారెందరో వీరులు తిరుగుబాటు చేసి తిప్పికొట్టారని అన్నారు వెట్టి చాకిరి చేయించుకున్నారని అన్నారు దొడ్డి కొమరయ్య అమరత్వంతో తెలంగాణ పోరాటం ఆయుధాలు చేతబట్టి నిజాం రాజును దొరల భూస్వాములను తరిమికొట్టి నారని అన్నారు. దోపిడీకి వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటాన్ని హిందూ ముస్లిం మత కొట్లాటగా చిత్రీకరిస్తున్న బిజెపి విధానాన్ని తిప్పి కొట్టాలని అన్నారు. 4000 మంది నాటి పోరాటంలో అమరులై, 3 వేల గ్రామాలు విముక్తి చేసి గ్రామ స్వరాజ్యాలు ప్రకటించడం జరిగిందన్నారు. నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కట్టా నరసింహ, ఆలిండియా లాయర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి అనంతుల శంకరయ్య, సిపిఎం



జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, సయ్యద్ హాశం, పట్టణ కార్యదర్శి ఎండి సలీం, జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, పుచ్చకాయల నర్సిరెడ్డి, తుమ్మల పద్మ, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కుంభం కృష్ణారెడ్డి, అద్దంకి నరసింహ, పట్టణ కమిటీ సభ్యులు గాదె నరసింహ, పాక లింగయ్య దండెంపల్లి సరోజ ,బూతం అరుణ,సలివొజు సైదాచారి, మధు,గంజి నాగరాజు గౌతమ్ రెడ్డి సిఐటియు జిల్లా కోశాధికారి బాణాల పరిపూర్ణ చారి, ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేల్పుల వెంకన్న, రాష్ట్ర కమిటీ సభ్యురాలు చింతల విజయ, సిపిఎం పట్టణ నాయకులు మన్నె శంకర్ తెలకలపల్లి శ్రీను, రాధాకృష్ణ, మంజుల బొల్లు రవీందర్ పాల్గొన్నారు

# ఘనంగా కుషాయిగూడ భజన మందిర్ వినాయక నిమజ్జనోత్సవం

రూ. 1.5 లక్షలకు వేలంలో గణనాధుని లడ్డు కాప్రా,వార్త మిర్రర్,సెప్టెంబర్ 15:కుషాయిగూడ భజన్ మందిర్ వినాయక నిమజ్జనోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి.కుషాయిగూడ భజన మందిర్ లో ఏర్పాటు చేసిన 78 వ సంవత్సర వినాయక చవితి ఉత్సవలలో భాగంగా కొలువైన గణనాథుడిని గ్రామస్తులు శనివారం నిమజ్జనానికి కాప్రా చెరువుకు తరలించారు.ఈ సందర్భంగా వినాయకుడి విగ్రహాన్ని ప్రత్యేక వాహనంలో అలంకరించి భారీ ప్రదర్శన నిర్వహించారు.అఘోర వేషధారణలో కళాకారుల నృత్యాలు,పూణే బ్యాండ్,భాజా భజంత్రీలు బ్యాండ్ మేళాలతో కుషాయిగూడ నుంచి ఈసీఐఎల్ మీదుగా కాపురా చెరువుకు గణనాధుని తరలించారు. అనంతరం చెరువులో సంప్రదాయపద్ధంగా గణనాథుని నిమజ్జనం చేసి వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో వినాయక చవితి ఉత్సవ కమిటీ చైర్మన్ పాండాల శివకుమార్ గౌడ్,కుషాయిగూడ గ్రామ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి చక్రపాణి గౌడ్, కమిటీ సభ్యులు పంజాల బాబు,యాదయ్య,వాసు, కిషోర్,నర్సింగ్, జి.కృష్ణ,గణేష్,కుషాయిగూడ పద్మావతి వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ సంకూరి శ్రీనివాస్ గౌడ్,పిట్టల రాజు ముదిరాజ్,జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు. మూడోసారి వేలం పాటలో రూ. 1.50 లక్షలకు లడ్డును దక్కించుకున్న రామరాజు గౌడ్...గత ఏడు రోజులుగా పూజలు అందుకున్న కుషాయిగూడ భజన మందిర్ గణనాధుని లడ్డును వేలం పాటలో కుషాయిగూడ గ్రామస్తుడు, కుషాయిగూడ కళ్ళు గీత పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు పనగట్ల రామరాజు గౌడ్ లక్ష యాభై వేల రూపాయలకు వరుసగా మూడోసారి వేలంపాటలో దక్కించుకున్నాడు. కుషాయిగూడ భజన్ మందిర్ గణేష్ ఉత్సవ కమిటీ చైర్మన్ పండాల శివకుమార్ గౌడ్




వేలంలో లడ్డును దక్కించుకున్న పనగట్ల రామరాజు గౌడ్ కుటుంబ సభ్యులకు లడ్డును అందజేసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా రామరాజు గౌడ్ మాట్లాడుతూ కుషాయిగూడ భజన మందిర్ వినాయకుడి లడ్డును బహిరంగ వేలంలో వరుసగా మూడోసారి తానే దక్కించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఆ వినాయకుడి అనుగ్రహంతో గ్రామానికి, పరిసర కాలనీల ప్రజలకు అంత మంచి జరగాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.



## లాలాపేట్ గడి మైసమ్మ యూత్ ఫ్రెండ్స్ గణనాథుని దర్శించుకున్న ఆదం విజయకుమార్

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ సెప్టెంబర్ 15... లాలాపేట్ గడి మైసమ్మ యూత్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధునిని సీనియర్ నాయకులు ఆదం విజయకుమార్,వంజరి రమేష్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రావణ గర్ష,గర్ష మోహన్ రావు,గర్ష సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## గెలిచిన సంఘాలు స్పందించకపోవడం సరైనది కాదు

మందమర్రి సెప్టెంబర్ 15: వార్త మిర్రర్ ప్రతినిధి

వరద సాయం కొరకు కార్మికుల వేతనాలు నుండి ఒకరోజు వేతనాన్ని మినహాయించాలనే యాజమాన్యం నిర్ణయాన్ని కార్మిక వర్గం వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో సింగరేణిలో గెలిచిన గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలైనా ఏఐటియుసి, ఐఎన్టీయూసీ లు స్పందించకపోవడం సరైనది కాదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకట స్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ లు ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సింగరేణి యాజమాన్యం వరద బాధితుల సహాయార్థం కార్మికుల నుండి ఒకరోజు బేసిక్ రిపేర్ చేయడానికి అనుమతించాలని గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలకు లేఖలు రాసిన, అవి సంఘాలు స్పందించలేదని, ఇప్పటికైనా ఈ విషయంలో గెలిచిన సంఘాలు స్పందించాలని డిమాండ్ చేశారు.



## మున్నూరుకాపు సంఘం లాలాపేట ఆధ్వర్యంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ సెప్టెంబర్ 15... మున్నూరు కాపు సంఘం లాలాపేట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుడిని పలువురు స్థానికులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తున్నారు. అందులో భాగంగా మున్నూరు కాపు సంఘం లాలాపేట్ అధ్యక్షుడు చిల్కా శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ మీసాల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు గర్ష మోహన్ రావు,చింతల కృష్ణ స్వామి,కార్యదర్శి చెలమల రాజు,పొట్ల చెర్వు ముత్యాలు, టీమ్ గడిమైసమ్మ యూత్ ఫ్రెండ్స్ అసోసియేషన్ నాయకులు పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు.

## మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పై మతి భ్రమించి మాట్లాడుతున్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రి పదవికి రాజీనామా చేసి ముక్కు నేలకు రాయాలి

**బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు,**

**ఓయూ జాక్ చైర్మన్**

**గిరిజన చైతన్య వేదిక అధ్యక్షుడు డాక్టర్ కరాటే రాజు నాయక్**



సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 15..... యాదాద్రి, వేములవాడ మరియు ఇతర దేవాలయాలకు మాజీ మంత్రి హరీష్ రావు బినామీ డేయిరీల నెయ్యి ని వాడుతున్నారని నల్లగొండ రంగారెడ్డి పాల ఉత్పత్తి దారుల పరస్పర సహకార సంఘం (మదర్ డెయిరీ) ఎన్నికల కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే హరీష్ రావు పై అనవసరపు మాటలు మాట్లాడిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఓయూ జాక్ చైర్మన్, గిరిజన నేత డాక్టర్ కరాటే రాజు నాయక్ ధ్వజమెత్తారు. ఈ మేరకు ఆయన ఓయులో మాట్లాడుతూ దేవలయాలకు సరఫరా చేస్తున్న నెయ్యి ఒకవేళ అవి హరీష్ రావు కావని తేలితే ముక్కు నేలకు రాసి హరీష్ రావు కు క్షమాపణ చెప్పి మంత్రి పదవికి రాజీనామా చేస్తావా అని సవాల్ విసిరారు. ఒక్క సంవత్సర కాలంలో రాష్ట్రాన్ని అదో గతి పాలు చేశారని మదర్ డెయిరీ, విజయ డెయిరీపాల ఉత్పత్తి దారుల గత 7నెలలుగా పాల బిల్లులు చెల్లించక పోవడం వలన పాల ఉత్పత్తి దారులు తమ పాలను ముఖ్యమంత్రి సొంత జిల్లా పాలమూరు జాతీయ రహదారిపై చిక్కటి పాలు పారబోసి తమ నిరసనను వ్యక్తం చేస్తున్నారు ముందు వారి బిల్లులను చెల్లించాలని వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే రాబోయే రోజుల్లో ఇవే పాడి ఉత్పత్తి దారుల ఆగ్రహానికి గురికాక తప్పదని మీరు తాగడానికి పాలు కానీ చాయి కూడా లేకుండా చేస్తారని కరాటే రాజు నాయక్ హెచ్చరించారు.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవర్చలేక పాలన చేతగాక అన్నింటిలో విఫలమై గత ప్రభుత్వం పై లేదా బీఆర్ఎస్ పార్టీ నాయకులైన కేసీఆర్ హరీష్ రావు కేటిఆర్ లపై ల విమర్శలు చేస్తూ కాలం గడుపుతున్నారు అని కరాటే రాజు నాయక్ ధ్వజమెత్తారు.



## లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో అయ్యప్ప నగర్ లో బీపీ షుగర్ టెస్ట్ లు

దేవరకొండ సెప్టెంబర్ 15 వార్త మిర్రర్ :లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర నిరుపేదలకు బాసటగా ఉంటుందని లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ప్రెసిడెంట్ శివ పార్వతి అన్నారు. దేవరకొండ పట్టణంలో అదివారం నాడు పట్టణంలోని పదవ వార్డ్ అయ్యప్ప నగర్ లో వినాయక యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఆరోగ్యపరమైన బిపి.షుగర్, టెస్టులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో ఉచితంగా బీపీ షుగర్ టెస్టులను నిర్వహించారు..ఈ సందర్భంగా సహస్ర ప్రెసిడెంట్ శివ పార్వతి మాట్లాడుతూ వృద్ధులు జాగ్రత్తగా ప్రణాళికాబద్ధమైన ఆహారం అవసరం అని సాధారణ రకాలు షుగర్-ఆహార మార్పులు సరళంగా కనిష్టంగా ఉండేలా దూసుకోవాలని ఆమె సూచించారు. ఆరోగ్యకరమైన సమతుల్య ఆహారం, శారీరక వ్యాయామం సరైన సంరక్షణతో సానుకూల దృక్పథం జీవితాలను మెరుగ్గా ఉంచడంలో సహకరిస్తాయని ఆమె తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర సేవలు సహకారాలు అందించడం లో ముందుంటుందని ప్రెసిడెంట్ శివ పార్వతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు సెక్రటరీ అలివేలు మంగ,డిసి రాధా రాణి, పాస్ట్ ప్రెసిడెంట్ గాజుల ఉషారాణి, జెడ్ సి వనం బిక్షమయ్య, శిరందాసు సుదర్శన్, యూత్ కమిటీ సభ్యులు శ్రీధర్ ఆచారి, మహేష్,వంశీ తదితరులు పాల్గొన్నారు..



## విజయపురి కాలనీ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్

## గణనాదుడిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్సీ రాచందర్ రావు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 15..... తార్నాక లోని విజయపురి కాలనీలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాధుని మాజీ ఎమ్మెల్సీ రాంచంద్రరావు ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వాహకులు ఆయనను ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నాగేందర్, విజయ్ కుమార్, నిర్వాహకులు పవన్, రాజేష్, ఎ. శ్రీనివాస్ రెడ్డి,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## గణనాథుడి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి సెప్టెంబర్ వార్త మిర్రర్ ప్రతినిధి:- వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పలు గణేష్ మండపాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కులాలకు మతాలకు అతీతంగా సోదర భావంతో వినాయక ఉత్సవాలు నిర్వహించుకోవడం భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనం అన్నారు. గణనాధుడి కరుణాకటాక్షాలతో ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో గడపాలని విజయాలు సిద్ధించాలని అభిలాషించాడు. అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి విగ్రహ కమిటీ ప్రతినిధులు గణనాధుని చిత్రపటాని బహుకరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## వినాయకునికి 54 రకాల నైవేద్యాల సమర్పణ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 15

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలోని శ్రీ మార్కండేయ పద్మశాలి సేవ సంఘం వారి ఆధ్వర్యంలో మహిళల చే 54 రకాల నైవేద్యాలను గణపతి దేవునికి భక్తిశ్రద్ధలతో సమర్పించడం జరిగింది. అనంతరం దీపాల అలంకరణ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు సిరిపురం శ్రీహరి, కోశాధికారి పొట్టవత్తిని నాగభూషణం, సిరిపురం ఆనంద్ నామని శేఖర్, సంయుక్త కార్యదర్శి అనుమల మల్లేశం, ప్రవీణ్, తాజా మాజీ ఎంపీటీసీ మోర విజయలక్ష్మి, మహిళలు పద్మశాలి సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వినాయకుని మండపం వద్ద కుంకుమ పూజ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 15

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట గ్రామంలోని వినాయకుడి మండపం వద్ద నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా యంగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో వినాయకుడికి మహిళ భక్తులచే కుంకుమ పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యంగ్ స్టార్ యూత్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పర్యావరణ పరిరక్షణ కొరకు మట్టి వినాయకుణ్ణి ప్రతిష్టించి పూజలు నిర్వహించి నిమజ్జనం చేస్తున్నామన్నారు. వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా యంగ్ స్టార్ యూత్ సభ్యులను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యంగ్ స్టార్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే

## సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

దేవరకొండ సెప్టెంబర్ 15 వార్త మిర్రర్ నైజాంను తరిమికొట్టి ప్రజలకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను అందించిన కమ్యూనిస్టు లేనని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం పేర్కొన్నారు..ఈ నెల 11 నుండి 17 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా సిపిఐ దేవరకొండ మండలము పడమటిపల్లి గ్రామంలో శనివారం రాత్రి బహిరంగ సభ నిర్వహించడం జరిగింది .గ్రామ శాఖ కార్యదర్శి పల్లా రంగా రెడ్డి అధ్యక్షత వహించారు. గ్రామంలో అమరవీరుల స్థూపానికి నివాలులు అర్పించడం జరిగింది. 4,500 మంది అమరవీరుల రక్తంతో ప్రాణ త్యాగం చేసి నిజాం నిరంకుష పరిపాలన నుండి హైదరాబాద్కు విముక్తి కలిగించింది కమ్యూనిస్టులే అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి,ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా , గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ నాయక్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ,మండల కార్యదర్శి దేపా సుదర్శన్ రెడ్డి,సహాయ కార్యదర్శి నూనె రామస్వామి,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి మైనుద్దీన్,సిపిఐ కౌన్సిల్ సభ్యులు తూం బుచ్చిరెడ్డి, శ్రీరామదాసు కనకాచారి,బోల్లె శైలేష్,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు,మండల కార్యవర్గ సభ్యులు పల్లా




రంగారెడ్డి, జూలూరి వెంకట్రాములు,కిన్నెర యాదయ్య, నీలా వెంకటయ్య,నాగవరం వెంకటేశ్వర్ రావు, ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు కన్నం లక్ష్మీనారాయణ, ఉప్పలయ్య, రవి, బృందం,ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు సూరిగి వినయ్, సిపిఐ మండల కార్యవర్గ, కౌన్సిల్ సభ్యులు,శాఖా కార్యదర్శులు,వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను సత్కరించిన ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ సెప్టెంబర్ 15 వార్త మిర్రర్ :హైదరాబాద్ లోని గాంధీభవన్ లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్కి శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీపీసీసీ అధ్యక్షుడిగా ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ని నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడితే పదవులు దక్కుతాయని చెప్పడానికి మహేష్ కుమార్ గౌడ్ నియామకమే చక్కటి ఉదాహరణ అంటూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు.మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎదురులేని శక్తిగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో లక్షలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు సైనికులుగా కదం తొక్కి, పోరాటాలు పదంలో సాగి,అనేక త్యాగాలు చేసి నియంత పాలనకు పాతరేసి,పార్టీని అధికారంలోకి తెచ్చి రాష్ట్రంలో ప్రజా పాలనకు నాంది పలికి శ్రీమతి సోనియమ్మ,శ్రీ మల్లికార్జున ఖర్గే,శ్రీ రాహుల్ గాంధీ మన పై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టారు అని అన్నారు.రాబోయే రోజుల్లో అదే నమ్మకాన్ని కొనసాగిస్తూ పార్టీని మరింత పటిష్ఠం చేసి రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయడం,మరో దఫా రాష్ట్రంలో కాంగ్రెస్ ను అధికారంలోకి తేవడమే లక్ష్యంగా%ౄ%మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో పార్టీ ముందుకు



సాగుతుంది అని అన్నారు.వారితో పాటు టీపీసీసీ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,నాయిని మాధవ రెడ్డి,చింతపల్లి మాజీ వైస్ ఎంపీపీ యాచారం యాదగిరి గౌడ్, పిఏ పల్లి మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి,మాజి జెడ్పీటీసీ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కొండలరావు నగర్ లోని నవరాత్రులు పూజలు అందుకున్న గణపయ్య

## 9 వ రోజు ఘనంగా దంపతులచే మండపం వద్ద పూజలు:

## గణపతి పప్పా మోరియా అంటూ మారుమోగిన ప్రాంగణం

దేవరకొండ సెప్టెంబర్ 15 వార్త మిర్రర్ దేవరకొండ పట్టణంలోని కొండలరావు నగర్ లో ప్రతిష్టించినటువంటి విఘ్నేశ్వరుని వద్ద ఆదివారం 9 వ రోజు కొర్ర కమల వనిపాల్, కేతావత్ లక్ష్మీ మున్యా నాయక్, బొద్దికూర నాగమణి మహా లక్ష్మయ్య, సింగం మాధవి జ్ఞానేశ్వర్, గౌని పద్మ శేఖర్, కేతావత్ మకట్లాల్ దంపతులు పూజలు నిర్వహించారు. విఘ్నేశ్వరునికి మండప పురోహితుడు గంప శశి కుమార్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ సభ్యులు మాట్లాడుతూ నవరాత్రులు ఉదయం సాయంత్రం అత్యంత వైభవంగా దంపతులచే పూజలు నిర్వహించి ప్రసాదాలు అందజేశామని తెలిపారు మధ్యాహ్నం అన్నప్రసాదం వితరణ చేసినట్లు పేర్కొన్నారు. నవరాత్రులు దిగ్విజయంగా పూర్తి కావడం కోసం సహకరించినటువంటి ప్రతి ఒక్క దాతలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. నియమ నిష్టలతో భక్తి శ్రద్ధలతో విఘ్నేశ్వరుని పూజించిన వారికి శుభాలు కలగాలని భగవంతుని కోరుకుంటున్నట్లు తెలిపారు. నేడు ఉదయం 10 గంటలకు స్వామివారి నిమజ్జన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహిస్తామని మహిళల కోలాటాలు డబ్బులు పాటలతో వెళ్లి రావయ్యా గణపయ్యా అంటూ నిమజ్జనం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఈ కార్యక్రమానికి విజయవంతం చేయడానికి భక్తులు అత్యధిక అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు రాత్రి వివిధ సంస్కృతిక కార్యక్రమాలతో



స్వామివారి ఉద్వాసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కేతావత్ హనుమ నాయక్, వాంకునవత్ లిమ్యా నాయక్, కేతావత్ వనిపాల్ ,రాధాకృష్ణ, కేతవత్ మున్నా, వాంకునావత్ తౌర్య, నూతనగంటి రామలింగం, సముద్రాల శ్రీనివాస్, వెంకటయ్య ,ఈశ్వరయ్య, హరిలాల్ ,సుభాష్ ,మకట్లాల్, ,తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప నగర్ లో గణనాథుని వద్ద ఊట్లు కొట్టిన చిన్నారులు

## ప్రతి ఏటా ప్రత్యేకంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

దేవరకొండ సెప్టెంబర్ 15 వార్త మిర్రర్ దేవరకొండ పట్టణంలో స్థానిక అయ్యప్ప నగర్ లో అయ్యప్ప నగర్ కాలనీవాసులు ఏర్పాటుచేసిన గణనాథుని వద్ద నవరాత్రుల్లో భాగంగా శనివారం నాడు గణనాథన్ వద్ద అంగరంగ వైభవంగా నిర్వాహకులు కాలనీవాసుల సమక్షంలో చిన్నారులతో రాధాకృష్ణ వేషధారణతో ఊట్లు కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులు ఎంతో ఉత్సాహంగా శ్రీకృష్ణ వేషధారణ లో ఉన్న చిన్నారులు ఊట్లు కొట్టారు. కాలనీలో నవరాత్రుల సందర్భంగా గణనాథునికి కాలనీవాసులు దీప ధూప నైవేద్యాలతో ఆ లంబోదరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు ప్రత్యేక పూజలు నిర్వహించడం పాట రోజువారీగా కాలనీవాసులు ఆయా దంపతులకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నైవేద్యాలు కుంకుమార్చన తో పాటు మహా అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ప్రతి ఏటా ఎంతో శోభాయమానంగా కాలనీలో ఈ గణనాధునికి ఎంతో భక్తి భావంతో కాలనీవాసులు ప్రత్యేకంగా మహిళలు గణనాథునికి విశేష పూజా కార్యక్రమాలతో పాటు గణనాథునికి అత్యంత ప్రీతికరమైన నైవేద్యాలను కూడా సమర్పిస్తూ వస్తున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కాలనీలో ప్రతిఏటా ప్రత్యేక శోభాయాత్రను నిర్వహిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తూ ప్రత్యేక చీరలతో మహిళలు గణేశుని శోభాయాత్రలో పాల్గొనడం అంగరంగ వైభవంగా



శోభయాత్రను నిర్వహించటం ప్రతియట ఆనవాయితీగా నిర్వహిస్తున్న కాలనీవాసులు. ఆ గణనాథుని ఆశీస్సులు ఆశీర్వాదాలు ఎల్లవేళలా కాలనీవాసులపై ఉండాలని అందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని వ్యాపార రీత్యా మంచి ఎదుగుదలకు తోడ్పడాలని విద్యార్థులకు విద్యాబుద్ధితోపాటు మంచి ఉన్నత స్థాయి శిఖరాలను అధిరోహించాలని ఆ గణనాధునికి కొలుస్తూ ఉంటారని కాలనీవాసులు తెలిపారు.

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 9వ రోజు పూజలు

## 9 మంది దంపతులతో ప్రత్యేక పూజలు

## మహిళా బృందం చే కోలాటాలు నృత్యాలచే స్వామివారి నిమజ్జనం

దేవరకొండ సెప్టెంబర్ 15 వార్త మిర్రర్ :దేవరకొండ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం ఆదివారం ఆలంపల్లి నరసింహ పార్వతమ్మ , దొడ్డి వెంకటేశ్వర్లు, కళావతి, దొడ్డి అశోక్ సువర్ణ, దొడ్డి సుధాకర్ సంధ్యారాణి , దొడ్డి సృజన్ నమ్రత,నీల బిక్షమయ్య బిక్షమమ్మ సముద్రాల నరసింహ రేణుక, దామెర మురళి కళావతి, కర్నాటి పురుషోత్తం రాజ్యలక్ష్మి,దంపతులచే ప్రత్యేక పూజలను ఆలయ ప్రధాన అర్చకులు ఘంటసాల సుబ్రహ్మణ్యం శిష్య బృందం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చీదెళ్ళ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నవరాత్రులు పూజలు అందుకున్న స్వామివారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని తెలిపారు. నవరాత్రుల్లో భాగంగా చివరి తొమ్మిదవ రోజు 9 మంది దంపతులు పూజలో పాల్గొన్నారు సోమవారం అంగరంగ వైభవంగా దేవరకొండ పట్టణ పురవీధుల గుండా విఘ్నేశ్వరుని నిమజ్జన కార్యక్రమం నిర్వహించనున్నట్లు



తెలిపారు. ఉదయం 10 గంటలకు నుండి ప్రారంభమైన ఊరేగింపు గాంధీ విగ్రహం వద్ద లడ్డు వేలం పాట నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. వేలంపాటలో అత్యధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ప్రసాద లడ్డుని దక్కించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పానగంటి మల్లయ్య, ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ ,కోశాధికారి కొత్త సుబ్బారావు ,కమిటీ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నిమజ్జానికి బయలుదేరిన వినాయకుడు

సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 15 :( వార్త మిర్రర్ ) నారాయణపూర్ మండల కేంద్రంలో శేరు గూడెం గ్రామంలో ముత్యాలమ్మ కాలనీ వద్ద భక్తిశ్రద్ధలతో పూజలు అందుకున్న లడ్డు వేలంజరిగినది పెద్ద లడ్డు,28 516చిన్న లడ్డు,8016, కమిటీ సభ్యులు రాచకొండ లింగస్వామి, కరెంటు విజేందర్, రాచకొండ బిక్షం, రాచకొండ శంకర్, పొట్ట అనిల్ గుంటోజు నిఖిల్, రాచకొండ బిక్షం, రాచకొండ గిరిబాబు,కర్తల విజయ్,పొట్ట శివ తదితరులు పాల్గొన్నారు

